RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 61 పేజీలు : 6 శుక్రవారం 30 ఆగస్టు 2024

Digital Edition

## తిరుమల తరహాలో వేములవాడలో నిత్యాన్నదానం




**మన సాక్షి గొంతుక డెస్క్**

సత్రం నిర్మాణానికి దాతలు సహకరించాలి: మంత్రి పొన్నంసత్రం నిర్మాణానికి దాతలు సహకరించాలి: పొన్నంఆలయాభివృద్ధికి 50 కోట్లు కేటాయించాం: ఆది శ్రీనివాస్వేములవాడ, వెలుగు: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో తిరుమల తరహాలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి బుధవారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో పర్యటించారు. స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ గోదాం, కేడీసీసీ బ్యాంక్ బ్రాంచ్భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అన్నదాన సత్రం ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు ముందుకొచ్చి, సహకరించాలని కోరారు.రాజన్న ఆలయ అభివృద్ధికి శృంగేరి పీఠం, పండితులు, భక్తుల సూచనల మేరకు ముందుకు వెళ్తామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం, మంత్రులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. సహకార సంఘాలు రాజకీయాలకతీతంగా రైతుల సంక్షేమం కోసం పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రుణమాఫీకాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైనవారికి తప్పకుండా రుణమాఫీ అమలుచేస్తామని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో 59 వేల మంది రైతులకు 444 కోట్లు రుణమాఫీ అయిందని వెల్లడించారు. ఈ ఏడాది శ్రావణ మాసం ఆరంభం నుంచి భక్తుల కోసం బ్రేక్ దర్శనాన్ని అమల్లోకి తీసుకువచ్చామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటిదాకా 1400 మంది భక్తులు దర్శించుకోగా, దాదాపు రూ. 15 లక్షల ఆదాయం సమకూరిందని చెప్పారు. వేములవాడ ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 కోట్లు కేటాయించిందని చెప్పారు.

## హైడ్రా పేరు చెప్పి వసూలు చేస్తే కఠిన చర్యలు



**మన సాక్షి గొంతుక డెస్క్**

హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకొని డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిందన్నారు. అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని, కొన్ని చోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై కూడా ఫిర్యాదులు వచ్చాయని సీఎం చెప్పారు. అక్రమంగా డబ్బు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసూళ్లకు పాల్పడే వారిపై దృష్టి పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు.

## శ్రీవారి లడ్డూ పై అపోహలు, అవాస్తవాలు నమ్మవద్దు



**మన సాక్షిగొంతుక డెస్క్**

శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయ విధానంపై కొన్ని మీడియా ఛానళ్లు దుష్ప్రచారం చేస్తున్నాయని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. అపోహలు, అవాస్తవాలు నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. లడ్డూ విక్రయ విధానంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. లడ్డూ ప్రసాదం బ్లాక్ మార్కెట్, దళారులను అరికట్టేందుకు చిన్న మార్పు చేసినట్టు చెప్పారు. దర్శనం టికెట్లు, టోకెన్లు లేని భక్తులకు ఆధార్ కార్డు నమోదుతో రెండు లడ్డూలు విక్రయిస్తామని తెలిపారు. దర్శన టికెట్, టోకెన్ కలిగిన భక్తులకు ఉచితంగా ఒక లడ్డూతో పాటు నాలుగు నుంచి ఆరు లడ్డూలు విక్రయిస్తామని వెల్లడించారు. సామాన్య భక్తులకు మేలు చేసే విధంగా లడ్డూ విక్రయ విధానం కొనసాగుతుందన్నారు.

## ఒక్క సారిగా ఎమోషనల్ అయిన కేసీఆర్..!!



**మన సాక్షి గొంతుక డెస్క్**

బీఆర్ఎస్ అధినేత..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క సారిగా ఎమోషనల్ అయ్యారు. కల్వకుంట్ల కవిత ఐదు నెలల తర్వాత తన తండ్రి, మాజీ సీఎం కేసీఆర్?ను కలిశారు. హైదరాబాద్ నుంచి ఎర్రవల్లి చేరుకున్న ఆమెకు బీఆర్ఎస్ నేతలు ఘనస్వాగతం పలికారు. కేసీఆర్.. కవితను చూసిన వెంటనే ఆమెను హత్తుకున్నారు.కూతురిని చూసి ఆయన భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో అక్కడే ఉన్న పార్టీ నేతలు సైతం ఉద్వేగంతో కనిపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్?పై విడుదలైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ ను కలిసారు. ఎర్రవల్లి ఫాం హౌస్ లో కేసీఆర్ ను కలిసేందుకు తన భర్త అనిల్, కుమారుడు ఆదిత్యతో పుట్టింటికి వచ్చిన కవితకు ఎర్రవల్లి గ్రామస్థులు మంగళహారతి పట్టి ఘనస్వాగం పలికారు. అనంతరం కేసీఆర్ పాదాలకు నమస్కరించి కవిత ఆశీర్వాదం తీసుకున్నారు. ఐదు నెలల తర్వాత కుమార్తెను చూసి కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. కవిత వెంట మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు.

## హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా గణేష్ ఉత్సవాలు



అనుమతులు తీసుకున్న మండపాలకు ఉచిత విద్యుత్ అధికారులు,



నిర్వాహకులు సమన్వయంతో ముందుకు సాగాలి

గణేష్ ఉత్సవ సమితి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మన సాక్షిగొంతుక డెస్క్**

హైదరాబాద్ నగరం తొలి నుంచి మత సామరస్యానికి, ప్రశాంతతకు పేరు పొందిందని, ఆ ఇమేజ్‌ను మరింత పెంచేలా గణేష్ ఉత్సవాల నిర్వహణ ఉండాలని, ఇందుకోసం ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్రసచివాలయంలోసమీక్షనిర్వహించారు. మండపాల ఏర్పాటు, తొమ్మిది రోజుల ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనానికి సంబంధించి మండప నిర్వాహకులుబాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లోనో అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వం తరఫున పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖతో పాటు ఇతర ముఖ్య శాఖల అధికారులు సైతం మండప నిర్వాహకులతో సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. నిమజ్జన మహోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వొద్దని సీఎం హెచ్చరించారు. గణపతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి గ్రేటర్ పరిధిలోని నలుగురు లోక్‌సభ సభ్యులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకోవాలని ముఖ్యమంత్రి పోలీసులకు చెప్పారు. సెప్టెంబరు 16న మిలాద్ ఉన్ నబి, 17న తెలంగాణలో వివిధ రాజకీయ పార్టీలు పలు కార్యక్రమాలు చేపడతాయని, అందువలన అన్ని కార్యక్రమాలకు సక్రమమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, ఎక్కడా ఎటువంటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని పోలీసులను ముఖ్యమంత్రి ఆదేశించారు.గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ముందుగా మండప నిర్వాహకులు ఉచిత విద్యుత్ సరఫరాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా విద్యుత్ వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, జవాబుదారీతనం కోసమే అనుమతి చేసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. మండపాల్లో డీజే సౌండ్లు వంటి అంశాల్లో సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ముందుకు వెళతామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , తుమ్మల నాగేశ్వరరావు , దామోదర రాజనరసింహ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సీతక్క , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, షబ్బీర్ అలీ , ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , మేయర్ గద్వాల విజయలక్ష్మి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైసీపీకి ఇద్దరు ఎంపీలు రాజీనామా

**మన సాక్షి గొంతుక డెస్క్**



వైసీపీకి ఇద్దరు ఎంపీలు రాజీనామా చేశారు. సీనియర్ నేత, ఏపీ మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆయన రిజైన్ చేశారు. ఈమేరకు మరో ఎంపీ బీద మస్తాన్ రావు తో కలిసి రాజ్యసభ చైర్మన్ ను కలిసి, రాజీనామా లేఖను అందజేశారు.అనంతరం వైసీపీకి గుడ్ బై చెబుతున్నట్లు మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు. తన రాజీనామాకు చాలా కారణాలు ఉన్నాయన్న మోపిదేవి వెంకటరమణ.. చాలా రోజుల పాటు ఆలోచించాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.రాజీనామా సమర్పించాక మీడియాతో మాట్లాడిన బీద మస్తాన్ రావు తనకు మరో నాలుగేళ్లు పదవీకాలం ఉందని, మోపిదేవికి మరో రెండేళ్లు పదవీకాలం ఉందని, అయినా స్వచ్ఛందంగా రాజీనామాలు సమర్పించినట్లు వెల్లడించారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగానే తమ పదవులు వదులుకున్నట్లు తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులు, అనుచరులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు.



# ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

## చోప్పరి కొమురయ్య ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం





**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**

ముదిరాజు కులస్తులు ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పోచన్నపేట గ్రామం శివారు గ్రామాలలైన కాశినగర్,సదాశివపేట్ ముదిరాజు కులస్తులు ఆధ్వర్యంలో ముదిరాజుల కులదైవం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా కాశి నగర్ గ్రామస్థుడైన చొప్పరి కొమరయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముదిరాజ్ సంఘం కులస్తులు అరకల శ్రీనివాస్ ముదిరాజ్,పిట్టల రాములు ముదిరాజ్, గుండని సిద్దులు ముదిరాజ్,నీల పాపయ్య ముదిరాజ్,గుండని సిద్దులు ముదిరాజ్ ,సాదరబోయిన యాదగిరి ముదిరాజ్, గుండని ఉప్పలయ్య ముదిరాజ్ ,గుండని శ్రీను ముదిరాజ్ ,చోప్పరి మహేందర్ ముదిరాజ్ ,పిట్టల కనకయ్య ముదిరాజ్ ,పేరబోయిన కనకయ్య ముదిరాజ్ ,పిట్టల చంద్రయ్య ముదిరాజ్ ,పిట్టల పాండు ముదిరాజ్ ,పేరబోయిన కిష్టయ్య ముదిరాజ్ ,సాదరబోయిన సోమయ్య ముదిరాజ్, ముదిరాజు బంధువుల తదితరులు పాల్గొన్నారు

# అద్భుత నటన ప్రదర్శనతో ఆకట్టుకున్న చిన్నారి.



## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**



బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి మరియు విశ్వహిందూ పరిషత్ స్థాపన దివాస్, కార్యక్రమం షాబాద్ మండలంలో అన్ని పాఠశాల చిన్నారులతో డాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనిలో భాగంగా రంగారెడ్డి జిల్లా శ్రీవాణి సాంస్కృతిక సంస్థ జిల్లా కార్యదర్శి నాగర్ కుంట సురేష్ కూతురు నిత్య షాబాద్ మండలంలోని పలు పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో22 బృందాలలో డ్యాన్స్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి సంస్థ జిల్లా కార్యదర్శి నాగర్ కుంట సురేష్ కూతురు నిత్య అద్భుతమైన ప్రదర్శన చాటి మొదటి బహుమతి కైవసం చేసుకుంది. దీంతో పలువురు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు కలిసి ప్రశంస పత్రాన్ని మొదటి బహుమతిని నిత్యకు అందజేశారు. శ్రీవాణి సాంస్కృతిక సంస్థ సభ్యులు చిన్నారిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సంస్థ యాజమాన్యం అద్భుతంగా ఆకట్టుకున్న చిన్నారిని ప్రశంసల వర్షం కురిపించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన లింగాల గణపురం ఎస్సీ కాలనీ వాసులు

**మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ 29 ఆగస్టు**



జనగామ జిల్లా లింగాల గణపురం మండల కేంద్రంలో ఎస్సీ కా%జ%లనీలో పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగినది ముఖ్యఅతిథిగా పోరెడ్డి మల్లారెడ్డి హాజరై అమ్మవారి కోరికల మేరకు వచ్చే సంవత్సరంలోపు పోచమ్మ గుడి కట్టించి కొత్త పోచమ్మ గుడిలోని పండుగ చేయాలని చెప్పడం జరిగింది

## గణపతి మండపాలకు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి

**బచ్చన్నపేట ఎస్సై సతీష్ కుమార్**




**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లాబచ్చన్నపేట మండలంలోని గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ నిర్వహకులతోటి సమావేశం ఏర్పాటు అనంతరం ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ,గణపతి మండపాలు వేసే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలి, గణేష్ మండపాలలో రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలి, రాత్రి 10 గం నుంచి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లు వినియోగించరాదు,విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా విద్యుత్ తీసుకుని ప్రమాదాలకు దారితీయకుండా చర్యలు తీసుకోవాలి,మండపాలతో రోడ్డును మూసివేయరాదు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించరాదు, డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు,రాత్రి 10 గంటలు దాటిన తర్వాత మైక్‌లు ఆఫ్ చేయాలి సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలి. అగ్నిప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి అని, ఇలాంటి ఘటనలు జరిగిన పోలీస్ బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని అన్నారు.

# అంగన్వాడీ లోనే పోషక విలువలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నే అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇసీసీఇ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్లో పిల్లలకు ఆట బొమ్మలు చిన్నారులకు కథలు వివిధకార్యక్రమాలు నిర్వహించారు, అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని ప్రతినెల ఎత్తు బరువు నిర్వహిస్తాము గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మినులాపురం ఉషారాణి బోగా విజయ అంబాల పద్మ ఆయాలు పిల్లలు తల్లులు గర్భిణులు పాల్గొన్నారు

# రెండు లక్షల మాఫిని వెంటనే ఏ షరతులు లేకుండా మాఫీ చేయాలి

**సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేటలోస్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు రైతుల రుణమాఫీని ఏ షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన ఆర్ఐ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేశారు ,ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి అమలు చేసే దాంట్లో అనేక నిబంధనలు విధించి రైతుల పట్ల రైతుల చిన్న చూపు చూసి రైతుల సంఖ్యను కుదించి వేయడం సరికాదని షరతు లేకుండా రుణమాఫీ చేయాలని కోరారు, ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలకు 179 33 కోట్లు జమ చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటించింది ఎన్నికల నాడు ఏకకాలంలో అప్పు తీసుకున్న రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక కొర్రీలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదని కేవలం కొద్ది మంది రైతులకు రుణమాఫీ చేశారని అన్నారు, ఇప్పటికి అప్పుల పాలైన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే బ్యాంకుల్లో దగ్గర రైతుల వివరాలు తీసుకొని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి, రామగళ్ళ అశోక్, తాడూరు వెంకటమ్మ ,తాడెం రాములు, బడంగల్ బలరాములు ,కంత్రి ఐలయ్య, పొన్నాల రాజవ్వ, చక్కని సులోచన ,అమరాజు లక్ష్మి, జేరిపోతులైందిరా, కడప లక్ష్మి, తుడుమదు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు .

# మేతకు వెళ్లి జోడెడ్ల మృతి

**- ఆదుకోవాలని భాదితుడి ఆవేదన**



**మన సాక్షి గొంతుక, ఆగస్టు 30. (చెన్నూర్)**

మేతకు వెళ్లి క్రిమి సంహారక మందు వేసిన గడ్డి తిని రెండు ఎడ్లు మృతి చెందిన ఘటన కోటపల్లి మండలం సిర్సా గ్రామంలో వెలుగు చూసింది. సిర్సా గ్రామానికి చెందిన ఏతం రాజయ్య అనే రైతుకు చెందిన జోడెడ్లు గురువారం రోజున వ్యవసాయ పనుల నిమిత్తం పత్తి చేనుకు వెళ్లి రెండు ఎడ్లను చేలో మేపుతుండగా అకస్మాత్తుగా ఎడ్లు అపస్మారక స్థితికి వెళ్ళడాన్ని గమనించి పశు వైద్యుడికి సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకున్న వైద్యుడు అప్పటికే రెండెడ్లు మృతి చెందినట్లు పేర్కొన్నట్లు భాదితుడు రాజయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. ఎడ్ల విలువ సుమారు 80వేల వరకు ఉంటుందని, కూలీ చేసుకొని జీవనం సాగించే తనకు ఆధారం లేకుండా పోయిందని, ప్రభుత్వమే ఆదుకోవాలని రాజయ్య వేడుకొంటున్నాడు.

# ఘనంగా మాదిగల ఆరాధ దైవం మాతమ్మ తల్లికి బోనాల సమర్పణ.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



బచ్చన్నపేట మండల కేంద్రంలో పవిత్ర శ్రావణ మాస బోనాల సందర్భంగా నేడు గురువారం రోజున బచ్చన్నపేట మండల కేంద్రంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా శివసత్తుల విన్యాసాలతో డప్పు చప్పుల మధ్య అంగరంగ వైభవంగా బోనాలు ఎత్తుకొని శ్రీ పోచమ్మ తల్లికి మాతమ్మ తల్లి దేవాలయం వరకు మహిళలంతా బోనాలు ఎత్తుకొని వరుస క్రమంలో గుడి చుట్టూ ప్రదర్శనలు చేసి గుడి ముందు బోనాలు దింపి అమ్మవారికి తమ తమ మొక్కలను చెల్లించుకుని నైవేద్యం అప్పజెప్పారు. భక్తి శ్రద్ధలతో మహిళలు యువకులు బంధుమిత్రులు పిల్లాపాపలతో చేరుకున్నారు అనంతరం మాదిగ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రజలందరికీ అంతా శుభమే కలగాలని మనసారా అమ్మవార్లను ప్రార్థించారు గ్రామదేవతల బోనాలు మన సంస్కృతిక పునర్జీవనంలో ఒక భాగం, పాడిపంటలతో ఆరోగ్య సిరి భోగ్యాలతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని చల్లంగా చూడాలని నిత్యం వేడుకుంటాం ఈ కార్యక్రమంలో నాయకులు అల్వాల నర్సింగరావు, అల్వాల రాజు,గంధ మల్ల జంపయ్య, కర్రె రామచంద్రం, అల్వాల ఎల్లయ్య ,కర్రె వెంకటయ్య, భామండ్లపల్లి యాదగిరి, గుడ్ల మనోహర్, జంధ్యాల ఉపేందర్, కర్రె బిక్షపతి, గంధ మల్ల భాస్కర్, నీలం ఐలయ్య, అల్వాల ఉప్పలయ్య, బావుల పెల్లి బాలరాజ్, అల్వాల వెంకటేష్, అల్వాల పరుశరాములు, గంధ మల్ల బిక్షపతి, బాండ్లపల్లి అంజి, పైసా బిక్షపతి,కర్రె నరేష్,విజయ్, కర్రే నరసయ్య,

# అన్నింటా ప్రభుత్వాల వైఫల్యమే

**-సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రేగుంట చంద్రశేఖర్**



**మన సాక్షి గొంతుక, ఆగస్టు 30. (చెన్నూర్)**

ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని సీపీఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రేగుంట చంద్రశేఖర్ చెన్నూరు పట్టణ కేంద్రంలోని చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. సెప్టెంబర్ రెండున ప్రభుత్వ తీరును నిరసిస్తూ, మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని, అందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చి నిత్యవసర ధరలు పెంచడం ద్వారా సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని, నోట్ల మార్పిడి మరియు కరోనా అనంతరం దేశంలోనే పేద ప్రజలు మరియు చిరు వ్యాపారులు ఒకవైపు పెరిగిన ధరల వలన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లేక బాధపడుతుంటే మరోవైపు కార్పొరేట్ శక్తుల బ్యాంకు రుణాల్ని మాఫీ చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం చెందిందని, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ 6 గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని అమలను పరచాలని, రైతు రుణమాఫీలో ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారికి మాఫీ చేయాలని, అదేవిధంగా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే ప్రతి పల్లెలు సందర్శించి మలేరియా డెంగ్యూ లాంటి రోగాలతో బాధపడుతున్న ప్రజల్ని ఆదుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని, ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నిస్తూ సెప్టెంబర్ రెండున కలెక్టరేట్ ఎదుట నిర్వహించబోయే ధర్నాను విజయవంతం చేయాలని చంద్రశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌల్, మండల కార్యదర్శి నెన్నల సమ్మయ్య, అందె పురుషోత్తం, బడికెల మధునయ్య, ఏదుల శంకర్, సిరికొండ రాయమల్లు, దేవరబోయిన చిన్న శంకర్, అంద మహేష్, పూసల అంజన్న, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.